

https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 134 పేజీలు : 6 ఆదివారం , 21 జులై 2024

# కమ్మ గ్లోబల్ సమ్మిట్‌లో

# సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



అగ్రనేత న్యూస్ : ఎన్టీఆర్ అంటే ఒక బ్రాండ్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ఎంతోమందిని రాజకీయ జీవితాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి కమ్మవర్గం సహకారం అందించాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి. తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన గౌరవం ఇస్తుందన్నారు. హెచ్ఐసీసీలో జరిగిన కమ్మ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు నచ్చని విషయాలపై నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందన్నారు సీఎం రేవంత్. దాన్ని అడ్డుకుంటే ఏం జరుగుతుందో డిసెంబర్ 3న వచ్చిన ఫలితాలు తెలియజేశాయన్నారు. తెలుగువారైన వెంకయ్యనాయుడు రాష్ట్రపతి అవుతారని అంతా ఆశించామని, కానీ కాకపోవడం నిరాశ కలిగించిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఒకప్పుడు ఢిల్లీలోనూ తెలుగువారి నాయకత్వం ఉ ండేదని.. ఇప్పుడు ఆ లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మళ్లీ ఆ అలాంటి నాయకత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. కమ్మసంఘం కోసం గత ప్రభుత్వం ఐదెకరాల భూమి ఇచ్చినట్టే ఇచ్చి ఎన్నో లిటిగేషన్లు పెట్టిందని సీఎం రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం వాటిని పరిష్కరించడంతో పాటు భవన నిర్మాణానికి కూడా సహకరిస్తుందన్నారు. ఎన్టీఆర్ లైబ్రరీలో తాము చదువుకున్న చదువు ఇవాళ ఉన్నత స్థానాలకు రావటానికి ఉపయోగ పడిందని.. దీనిని గట్టిగా అందరి ముందు చెప్పడానికి ఏ మాత్రం భయపడనంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్జీ రంగా. వెంకయ్య నాయుడు. లాంటి నేతల పేర్లను చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి. ఈ నాడు. చంద్రబాబు నాయుడు గురించి చెప్పాల్సిన అవసరమే లేదంటూ వివరించారు. దేశంలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంకీర్ణ రాజకీయాల వల్లే ఇవాళ చాలా మందికి రాజకీయ అవకాశాలు వచ్చాయన్నారు. తమకు ఎలాంటి భేషజాలు లేవని.. కులాన్ని అభిమానిస్తాం.. ఇతర కులాలను గౌరవిస్తామంటూ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరిపై వివక్ష ఉండదని.. అది తమ ప్రభుత్వ విధానం కాదంటూ స్పష్టంచేశారు.

## రాష్ట్రంలో ఆరుగురు ఐఏఎస్ అధికారుల బదిలీ..

### జీఏడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ

అగ్రనేత న్యూస్ : తెలంగాణలు పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడంతో పాటు మరికొందరికి పోస్టులను ఇచ్చింది. రవాణా, గృహనిర్మాణం, జీఏడీ ప్రత్యే కార్యదర్శి వికాస్ రాజ్‌ను నియమించింది. జేఏడీ ముఖ్య కార్యదర్శి బెనహర్ మహేశ్ దత్ ఎక్కాను, గిరిజన సంక్షేశాఖ కార్యదర్శి బాధ్యతలను ఏ శరత్‌కు అప్పగించింది. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొర్ర లక్ష్మిని బదిలీ చేసింది. రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) స్పెషల్ సెక్రెటరీగా ఎస్ హరీశ్‌ను, మేడ్చల్ మల్కాజ్‌గిరి అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా రాధికా గుప్తాను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎన్టీఏ వెబ్‌సైట్‌లో పరీక్ష కేంద్రాల వారిగా నీట్ యూజీ ఫలితాలు రిలీజ్.




అగ్రనేత న్యూస్ ,న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ.. ఇవాళ నీట్ యూజీ 2024 ఫలితాలను తన్ వెబ్‌సైట్‌లో ప్రచురించింది. నీట్ యూజీ ఫలితాలను https://neet.ntaonline.in/frontend/web/common-scorecard/index లింక్‌లో చూడగలరు. పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూజీ ఫలితాలను వెల్లడించాలని సుప్రీంలో పిటీషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఆ కేసులో సుప్రీం తీర్పునిస్తూ.. పరీక్ష కేంద్రాల వారీగా మార్కులను వెల్లడించాలని ఎన్టీఏకు సుప్రీం ఆదేశించింది. ప్రతి

తరువాయి 2 లో...

## చాందిపుర వైరస్‌తో చిన్నారులు మృతి



గుజరాత్‌లో అనుమానాస్పద వైరస్ కలకలం సృష్టిస్తోంది. దాని వల్ల జులై 10 నుంచి ఇప్పటివరకు ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా వైరస్ సోకిన వారి సంఖ్య 12కు చేరిందని ఆరోగ్య శాఖ మంత్రి రిషికేశ్ పటేల్ వెల్లడించారు. బాధితులు సబర్‌కాంతా, ఆరావళి, మహిసాగర్, ఖేడా జిల్లాలకు చెందినవారని మంత్రి తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే చాందీపుర వైరస్‌లో ఫ్లూ జ్వరం ప్రధాన లక్షణాలని తెలిపారు. గుజరాత్‌లో అనుమానాస్పద వై-

తరువాయి 2 లో...


## అల్లర్లు, కర్ఫ్యూతో అట్టుడికిపోతున్న బంగ్లాదేశ్..




అగ్రనేత న్యూస్ : బంగ్లాదేశ్ అల్లర్లు, కర్ఫ్యూతో అట్టుడికిపోతోంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఎత్తేయాలంటూ అక్కడి విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆందోళనలు హింసకు దారి తీశాయి. దీంతో అక్కడ భారతీయ విద్యార్థులు సరిహద్దులు దాటి స్వదేశానికి వచ్చేస్తున్నారు. అక్కడి పరిస్థితులపై వారు భయందోళనలు వ్యక్తం చేశారు. సరిహద్దులు దాటి వస్తున్న వారిలో భారతీయులతో పాటు నే-పాల్, భూటాన్‌వారు కూడా ఉన్నారు. 1971లో బంగ్లాదేశ్ విముక్త పోరాట యోధుల వారసులకు ప్రధాని షేక్ హసీనా 30శాతం రిజర్వేషన్లు ప్రకటించడాన్ని అక్కడి విద్యార్థి సంఘాలు నిరసిస్తున్నాయి. మెరిట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకూ వంద మందికిపైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. బంగ్లా ప్రభుత్వం పెద్ద ఎత్తున సైన్యాన్ని రంగంలోకి దింపింది. మరోవైపు ఢాకాలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై అక్కడి ప్రభుత్వం హింసకు పాల్పడటాన్ని నిరసిస్తూ ఢిల్లీలో వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రదర్శన చేపట్టాయి. బంగ్లా విద్యార్థి సంఘాలను తమ సంఘీభావాన్ని ప్రకటించాయి. వారి పోరాటం స్ఫూర్తిదాయకం అంటూ నినాదాలు చేస్తూ విప్లవ గీతాలు ఆలపించారు.

# ఏపీలో ఎడతెరపిలేని వర్షాలు..

## • అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు



అగ్రనేత న్యూస్ : ఏపీలో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చంద్రబాబు సర్కార్ అలెర్ట్ అయింది. అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉండాలనీ.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ ఆదేశించారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 185 మిల్లీమీటర్లకు గాను 244 మిల్లీమీటర్లు నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడ్డాయనీ.. వాటిపై ప్రత్యేక దృష్టిసారించాలనీ సూచించారు. గత ప్రభుత్వం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలను నాశనం చేసింది. మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సీఎం సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే అధికారుల పనితీరు, సమర్థత బయటపడుతుంది. ఇలాంటి సమయంలోనే అధికారులు డైనమిక్‌గా పనిచేయాలన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూలై 20( అగ్రనేత ): ఎడతెరిపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసర అయితే తప్ప బయటకు రాకూడదని ఎడతెరిపిలేని వర్షాల కారణంగా డ్రైనేజీలు పొంగి పోయె పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ,యంత్రాంగం ప్రజాప్రతినిధులు అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్ గా ఉండాలి. అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు ఏర్పాటు చేసి ,పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి కి నిధులు కేటాయించండి : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





చిలుకానగర్, జూలై 20( అగ్రనేత ): చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ఈస్ట్ జూన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ లోని చిలుకా నగర్, బీరప్ప గడ్డ ప్రాంతంలో సీసీ రోడ్ల , ముఖ్యంగా చిలుక నగర్ గుట్టపై ఓపెన్ జిమ్ కొరకు, ప్రతి పార్కులో ఓపెన్ జిమ్, చిన్నపిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, బ్యాంక్ కాలనీ పార్కు ప్రహరీ గోడ, గేటును ఏర్పాటు చేయాలని, బీరప్ప గడ్డ ఏడు మెట్ల బావి, చిల్కానగర్ లోని బావిని శుభ్రపరచి చుట్టుపక్కల ప్రాంతం సుందరీకరణ చేయాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ దశలవారుగా నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ప్రణాళిక బద్ధంగా చిల్కానగర్ డివిజన అభివృద్ధి : కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





## -దశలవారీగా చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి : కార్పొరేటర్ బన్నాల

**చిలుకానగర్, జూలై 20( అగ్రనేత ):** చిల్కానగర్ డివిజన్ లోని ఇంద్రానగర్ ( కళ్యాణపురి ) కాలనీలో 12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ దశలవారీగా ప్రణాళిక బద్దంగా సీవరేజ్ లైన్ లు , మంచినీటి పైప్ లైన్ లు అనంతరం సిసి రోడ్లతో కాలనీలను, బస్తీలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, కాలనీ అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, రామచంద్ర రెడ్డి, సంజీవ, బాలయ్య, రఫీ, ఆంజనేయులు, చిన్న,సూరి, సన్నీ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి: కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్



మౌలాలి, జులై 20 ( అగ్రనేత ): మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో అసంపూర్తిగా ఉన్న పనులకు, మంజూరైన అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. డివిజన్లో నెలకొన్న వివిధ సమస్యలను జోనల్ కమిషనర్ కు వివరించినట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి దశలవారీగా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన నృత్య నీరాజనం



ఉప్పల్, జూలై 20( అగ్రనేత ): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కనకదుర్గ కూచిపూడి డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ ఏలేశ్వరపు చలపతి శాస్త్రి కూతురు ఏలేశ్వరపు శర్వాని ఆధ్వర్యం లో "నృత్య



నీరాజనం" గురు పౌర్ణిమ సందర్భంగా నిర్వహించారు. ఇష్ట దేవత ప్రార్థన, గణేశా పంచరత్న , జతిస్వరం, , కుమారి లక్ష్మి - కామాక్షి స్తుతి, వెంకట్ దీక్షితులు - గురు స్తుతి, శారదా - గణేశా కౌతం, శ్రీదేవి- బాలకనకయ్య అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు అలక్ష్మి శంకర్, గాయని శ్రీవల్లి , వయోలిన్ విద్వాన్సులు సాయి కుమార్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# చాందిపుర వైరస్‌తో చిన్నారులు మృతి



రస్ కలకలం సృష్టిస్తోంది. దాని వల్ల జులై 10 నుంచి ఇప్పటివరకు ఆరుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా వైరస్ సోకిన వారి సంఖ్య 12కు చేరిందని ఆరోగ్య శాఖ మంత్రి రిషికేశ్ పటేల్ వెల్లడించారు. బాధితులు సబర్‌కాంతా, ఆరావళి, మహిసాగర్, ఖేడా జిల్లాలకు చెందినవారని మంత్రి తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే చాందీపుర వైరస్‌లో ఫ్లూ జ్వరం ప్రధాన లక్షణాలని తెలిపారు. మెదడు వాపుకు దారి తీసి వారం లోపే మృత్యువుకు చేరువ చేస్తుందని అన్నారు. వారిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ వారు కూడా ఉన్నారని, అందరికీ గుజరాత్‌లోనే చికిత్స అందుతోందని చెప్పారు. అనుమానిత చాందీపుర వైరస్ వల్లే ఆరు మరణాలు సంభవించాయని ప్రాథమికంగా తెలుస్తోందనీ పూర్తిస్థాయి ధ్రువీకరణ నిమిత్తం నమూనాలను పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపినట్లు మంత్రి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ వైరస్ సోకిన వ్యక్తిలో జ్వరం, ఫ్లూ, మెదడువాపు వంటి లక్షణాలు కనిపిసా-యి. దోమలు, ఇతర కీటకాల ద్వారా ఇది వ్యాప్తి చెందుతుంది. "ఈ వైరస్ అంటువ్యాధి కాదు. ఈ వైరస్‌ను అదుపులో ఉంచేందుకు ప్రభావిత ప్రాంతాల్లో కట్టుదిట్ట చర్యలు చేపడుతున్నాం. ఇప్పటివరకు 18,646 మందిని పరీక్షించాం" అని మంత్రి తెలిపారు.


# ఎన్టీఏ వెబ్‌సైట్‌లో పరీక్ష కేంద్రాల వారిగా నీట్ యూజీ ఫలితాలు రిలీజ్.




సెంటర్, ప్రతి నగరానికి చెందిన ఫలితాలను రిజల్ట్స్‌ను డిక్లేర్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఆ ఆదేశాల ప్రకారమే ఇవాళ ఫలితాలను వెబ్‌సైట్‌లో రిలీజ్ చేశారు. జూలై 20 మధ్యాహ్నం 12 గంటల లోపు ఫలితాలను రిలీజ్ చేయాలని సుప్రీం గడువు విధించిన విషయం తెలిసిందే. అయితే అభ్యర్థుల గుర్తింపును మాత్రం గోప్యంగా ఉంచాలని సూచించింది. నీట్-యూజీలో అక్రమాలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ పీబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. పూర్తిస్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని ఒక బలమైన నిర్ధారణకు వస్తేనే మళ్లీ పరీక్ష నిర్వహించాలని ఆదేశిస్తామని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

# బడి నిర్వహణ, అభివృద్ధి విషయలపై స్వచ్ఛందంగా పాల్గొనే విదంగా ప్రోత్సాహం : హెచ్ఎమ్ జగదీశ్వరయ్య

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి: జహీరాబాద్. జులై నెల మూడవ శనివారన్ని పురస్కరించుకుని సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది రాంజోల్ లోని ప్రాధమిక పాఠశాలలో హెచ్ఎమ్ పి జగదీశ్వ-రయ్య అధ్యక్షతన పిటిఎం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎమ్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు జగదీశ్వరయ్య మాట్లాడుతూ బోధనపై విద్యార్థుల తల్లిదండ్రులకు నుంచి విలువైన సూచనలు, సలహాల కోసమే పిటిఎం సమావేశం అని, విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా నిత్యకృత్యాలు అమలు కోసం అవగాహన కల్పించి తమతమ ఇళ్లలో పిల్లలకు ప్రాక్టీసుగా చుయించడం, సహపాఠ్య కార్యక్రమ నిర్వహణలో ఉపాధ్యాయులకు తోడ్పాటుపై సూచనలు ఇవ్వడంతో పాటు అడిగి తెలుసుకున్నామని, రోజువారీ పాఠ్యంశాలను పిల్లలకు అడిగి తెలుసుకోవాలనే కృత్యంపై అవగాహన కల్పించడం జరిగిందని, బడి నిర్వహణ బడి అభివృద్ధి విషయాలపై తల్లిదండ్రులు స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా ప్రోత్సాహం కల్పించడం జరిగిందని, విద్యార్థుల పురోగతిపై టీచర్లు



తల్లిదండ్రులతో చర్చించి నివేదించడం కోసమే పిటిఎం సమావేశమని హెచ్ఎమ్ పి జగదీశ్వరయ్య అన్నారు

# ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 20 అగ్రనేత న్యూస్ రిపోర్టర్ :నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో శనివారం నారాయణఖేడ్ పత్యానంలో గా ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి. శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేటర్ ఒక మంచి కార్యక్రమం అని గత ప్రభుత్వం లో దీనిని మరుగున పడేసారని ఇప్పుడు మన ప్రభుత్వం లో గౌరవ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు గారు బాధ్యతలు తీసుకున్నాక దీని పై ప్రత్యక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు... నేను కూడా మంత్రు గారితో నియోజకవర్గంలో %×ు×% కాలేజ్ తో పాటు దంట్లోనే ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ కోర్స్ కావాలని అడగడం జరిగిందని అన్నారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. అధికారులకు నా సలహా ఏంటంటే ఇన్నోవేషన్స్ ని గుర్తించడమే కాకుండా ఇంట్రెస్ట్ ఉన్న యువతి యువకులకు వాటిని ప్రోత్సహించే విధంగా లోన్లు కానీ , సపోర్ట్ కానీ అందించే విధంగా చూడాలని కోరారు. నా వంతు సహాయం ఏది కావాలన్న సిద్ధంగా ఉన్నన్ని అన్నారు. అనంతరం ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం నియోజకవర్గనికి చెందిన పరిశోధన చేసినటువంటి యువకులకు సన్మానించారు మరియు వారితో సమావేశం ఏర్పాటు చేసి వారి



పరిశోధన వివరాలు వాటికి కావాల్సిన సహాయం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ ,వైస్ చైర్మన్ శంకర్ సెట్, %ఋా×జ% జిల్లా ఇంచార్జ్ సాయి శ్రీజ , మండల నాయకులు రఎ-సేష్ చౌహాన్ ,దీపక్ రెడ్డి , పండరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా హాస్పిటల్ ఇక్కడే నిర్మించాలి




కూసుమంచి అగ్రనేత : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పటల్ ఇక్కడే కొనసాగించాలని కోర-ుతూ పనులను ప్రారంభించాలని కోరుతూ హాస్పటల్ ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ గా మారుస్తూ 26 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అప్పటినుంచి ఖమ్మం నుంచి డిప్యూటేషన్ మీద డాక్టర్లు నర్సులు వచ్చి పేద ప్రజలకు ఎంతో మంచిగా వైద్యం అందిస్తున్నారు. ఆ రోజు నుంచి ప్రజలందరూ ఖమ్మం వెళ్లకుండా వైద్యం చేయించుకుంటున్నారు కానీ ఇప్పుడు ఈ యొక్క వంద పడకల హాస్పిటల్ ను కూసుమంచికి తరలించాలని దీనిని 31 హాస్పిటల్ గా ఉంచాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టుగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు డాక్టర్ల కౌన్సిలింగ్లో ఇప్పుడు తిర-ుమల పాలం ఆస్పటల్ ఆగుపడకపోవడం వల్ల ఇక్కడకు వచ్చిన డాక్టర్లు మొత్తం వేరే చోటకు కౌన్సిలింగ్లో పెట్టుకొని వెళ్ళిపోతున్నారు దీనివల్ల పేద ప్రజలందరికీ అన్యాయం జరిగే పరిస్థితి ఉంది కాబట్టి తిరుమలాయపాలెం మంజూరైన వంద పడకల హాస్పిటల్ ఇక్కడే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని తిరుమలాయపాలెం హాస్పిటల్ ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆందోళన నిర్మించారు ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని వెనుకబడ్డం మండలం తిరుమల పాలెం మండలాన్ని అభివృద్ధి చేయకపోగా గత ప్రభుత్వం మంజూరు చేసిన హాస్పిటల్ ను కూస-ుమంచి తీసుకోవాలని ఆలోచన చేయటం అన్యాయమని ఇప్పటికైనా ఈ యొక్క ఆలోచనను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశ-ారు ఈ యొక్క విషయంపై మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ తీసుకొని ఈ యొక్క సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ప్రజలు పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా ఆందోళన నిర్మించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు తిరుమలాయపాలెం మండలంలో గిరిజనులు దళితులు బీసీలు పేద ప్రజలు ఎక్కువ ఉన్నందున వారికి వైద్యం అందుకుంటే చేసే ప్రయత్నం అన్యాయమని ఇప్పటికైనా ఆలోచన విరమించుకొని ఇక్కడే కొనసాగించి పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు యొక్క ధర్నా సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు యొక్క కార్యక్రమంలో బి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు మట్టి దుర్గాప్రసాద్ సిపిఎం నాయకులు కొలిచలం స్వామి నిరసన వెంకటేష్ పోలో పోయిన మ-ుత్తయ్య కొమ్ము వెంకన్న లింగంపల్లి వీరస్వామి బుచ్చి రాములు కాంగ్రెస్ నాయకులు కే కిరణ్, లుక్కుతట్టి సౌభాగ్యం వార నాగరాజ్ దోమల ర ప్రసాద్ సిపిఐ నాయకులు లింగంపల్లి బుచ్చిరాములు లింగంపల్లి ఉపేందర్ కృష్ణ తోట మల్ల జయమ్మ తోటమాల్ వెంకటేశ్వర్లు నిరుసుల వీరస్వామి కొమ్ము రాంబాబు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారుమేష్ ఎల్ లలిత పోలే పొంగు బక్కయ్య కే కుటుంబరావు

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

అగ్రనేత కూసుమంచి: బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనసత్కారం ప్రాథమిక పాఠశాల నాయకన్ గూడెం నుండి ఇటీవలి జరిగిన పదోన్నతులు మరియు బదిలీలో వేరు వేరు పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు ఈరోజు నాయకన్ గూడెం పాఠశాల నందు ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమణ మరియు నాయకన్ గూడెం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం రవీందర్ రెడ్డి గారు కే.నేతాజీ కే.కవితా దేవి ఏ.సునీతలను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు వారు చేసిన సేవలను కొనియాడారు ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అందుకే ప్రతి ఒక్కరు విద్యార్థులను తీర్చిదిద్దుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి గారు ఉపాధ్యాయులు



బాబు,శారద,నర్సయ్య వాసవి క్లబ్ జిల్లా సెక్రటరీ బూర్లె.వేలాద్రినరసింహారావు గారు. మొదలైన వారు పాల్గొన్నారు.

# ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడికి అలంకార బ్రహ్మ అద్భుత అలంకరణ



అగ్రనేత రిపోర్టర్ మల్కాజ్గిరి : ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని శ్రీనివాసుడు నేటి శనివారం అలంకార బ్రహ్మ ముడుంబై వెంకట రమణ చార్యులు చేతిలో అద్భుత అలంకరణలో రూపుదిద్దుకున్నరు. కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్క చేయకుండా అధిక సంఖ్యలో భక్తులు అలంకారాలకు నిలయంగా పేరుగాంచిన ఆలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు భక్తులు మాట్లాడుతూ శనివారం వచ్చిందంటే చాలు శ్రీవారిని చూడకుండా ఉండలేక పోతున్నాము. అందుకే కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్క చేయకుండా శ్రీనివాసుని దర్శన భాగ్యం కలిగితే చాలు మనసు ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సఫాయి అప్నావో, బిమారీ భగావో' కార్యక్రమం ప్రారంభం





మేడిపల్లి - అగ్రనేత : పరిశుభ్రమైన మరియు వ్యాధి రహిత వాతావరణాన్ని కలిగి ఉండటానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "సఫాయి అప్నావో, బిమారీ భగావో' కార్యక్రమాన్ని మే-యర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. స్వచ్ భారత్ మిషన్ (ఎస్బీఎం) ఫేజ్-2లో భాగంగా ముఖ్యంగా వర్షాకాలంలో మెరుగైనపారిశుధ్యం, పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మన ఇంటితో పాటు మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని తద్వారా సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని డ్రైనేజీ, నాలాలతో పాటు చెరువుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే పనులను చేపట్టాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, రమణరెడ్డి, కైసర్, వెంకన్న, అనిల్, విట్టల్, దుర్గయ్య, యూసఫ్ అలీ, రామకృష్ణ రావు, పారిజాత , శ్యామ్రావు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయల చంద్రశేఖర్ త్యాగం కృషి కొనసాగించాలి

ఖమ్మం అగ్రనేత: కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ త్యాగం, కృషి కొనసాగించాలి సి వై పుల్లయ్య, అర్జునరావు పిలుపు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమం లో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై పుల్లయ్య, వైరా డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు శనివారం పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అకాల మృతికి చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంస్మరణ సభనుపార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కె అర్జున్ రావు అధ్యక్షతన జరిగింది. హాజరైన కార్యకర్తలు అమరుడు రాయల చంద్రశేఖర్ కు ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య మాట్లాడుతూ,కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన గారి పెతనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగడని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పో దుభూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు . పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి



ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచన పల్లి, ముస్మి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు తడకమళ్ల సీతారాములు, ఎస్కే జానీ, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ డివిజన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బి ప్రతాప్, ప్రగశీల మహిళా సంఘం నాయకులు సాయమ్మ, బి రమణ, పద్మ, గ్రేసమ్మ, చంద్రకళ, అశోకు, నవీను,

# సరస్వతీ విద్యా మందిర్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు



ఆర్మూరు,జూలై 20 అగ్రనేత ప్రతినిధి లిక్కీ శ్రావణ్ :ఆర్మూరు పట్టణం లోని టీచర్స్ కాలనీ లో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పండగ అయిన బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోతరాజు ల వేషాలతో అబ్బాయిలు ఆకట్టుకున్నారు. అమ్మవారి వేషధారణలో అమ్మాయిలు ఆకట్టుకున్నారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ సంప్రదాయ దుస్తువులలో పాఠశాలకు రావడం వల్ల ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొన్నది..పిల్లలు అందరూ ఉత్సాహంగా డ్యాన్సులు చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ ముద్ర కోల, మేనేజ్మెంట్ అభిమన్యు, మాతాజీ లు శైలజ, శ్రీ దివ్య, వేద, ప్రియాంక, నిహారిక, లత, ప్రత్యూష, మంజుల, సిందుజా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం పెంచండి

ఖమ్మం అగ్రనేత: ప్రభుత్వ హాస్పిటల్ పై నమ్మకం పెంచండి. అపోహలను నమ్మకండి. జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ కిరణ్ కుమార్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ వైద్యం పై ప్రజలకు నమ్మకం పెంచాలే కానీ,వారిని తప్పుదారి పట్టించవద్దని హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ సూచించారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంకు చెందిన బి.వెంకటమ్మ పాము కాటు తో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు మెరుగైన వైద్యం కోసం వచ్చిన పేషెంట్ కు అత్యవసర చికిత్స అందించకుండా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సోషల్ మీడియా లో వైరలవుతున్న వీడియో ను హాస్పిటల్ సూపరిండెంట్ ఎల్.కిరణ్ కుమార్ ఖండించారు. జిల్లాలో కేంద్రంలో ఉన్న పెద్ద హాస్పిటల్ లోని వైద్యులందరూ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు సృష్టించి హాస్పిటల్ పై అపనమ్మకం కలిగించే వీడియోలను నమ్మొద్దని తెలిపారు.పాము కాటుతో వచ్చిన వెంకటమ్మ కు సకాలంలో జనరల్ మెడిసిన్ వైద్యులు రాంప్రసాద్ ,



డాక్టర్ ప్రియాంక ఇరువురు వైద్యం అందించడంతో ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడి ఆరోగ్యంగా తిరిగి ఇంటికి వెళ్లినట్లు పేర్కొన్నారు.

# రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందనలు తెలిపిన ఎంపీ సురేష్ షేట్కార్.



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 20 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: హైదరాబాద్ లో మినిస్టర్ కార్యాలయంలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి

**-మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి వెల్లడి**

ఆర్మూర్ జులై 20, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని వాహనాలు నడిపే వారికి వివిధ మోటార్ వాహన చట్టం ప్రకారం ప్రతి వాహనానికి థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తప్పనిసరి అని, మారిన చట్టం ప్రకారం ఇన్సూరెన్స్ లేకుండా మొదటిసారి వాహనం పట్టుబడినట్లయితే మూడు నెలల జైలు శిక్ష లేదా రెండు వేల రూ-పాయల జరిమానా లేదా రెండు విధించవచ్చుని, రెండవసారి ఇన్సూరెన్స్ లేకుండా వాహనం పట్టుపడితే మూడు నెలల జైలు శిక్ష లేదా నాలుగు వేల రూపాయల జరిమానా లేదా రెండు విధించవచ్చునని ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి తెలపటం జరిగింది. కాబట్టి ఈ రోజే మీ వాహనానికి ఇన్సూరెన్స్ ఉన్నదా లేదా తనిఖీ చేసుకోండి లేనట్లయితే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలపడం జరిగింది.



# మునిసిపాలిటి అభిరుద్దికి కృషి చేయాలి.

కీసర. జులై 20 (అగ్రనేత): నాగారం మునిసిపాలిటి అభివృద్ధికి అధికారులు, పాలక వర్గ ప్రజా ప్రతినిధులు సమన్వయము తో పనిచేయాలని మునిసిపల్ చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. నాగారం లో శనివారం చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 20 వార్డులలో పలు అభివృద్ధి పనులకు రూ. 3.70 లక్షలకు సీ సీ రోడ్లు, అండర్ డ్రైనేజి, ఇతర పలు అభివృద్ధి పనులకు గాను అంచనా వ్యాయాన్ని తెలియ పరుచడంతో సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలుపడం జరిగింది. ఆయా వార్డులలోని కౌనిసర్లు వారి వార్డులలో



నెలకొన్న సమస్యల గురించి సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ , మునిసిపల్ సిబ్బంది, వైస్ చైర్మన్, ఆయా వార్డు కౌనిసర్లు, పాల్గొనడం జరిగింది.

# ఇది కదా మాస్ అంటే..

## హాలీవుడ్ హీరోలకు హైదరాబాద్‌లో భారీ కటౌట్

మార్వెల్ ప్రేక్షకులు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'డెడ్‌పూల్ %డ% వోల్వారిన్' ఈ సినిమాలో ర్యాన్ రేనాల్డ్స్, హ్యూగ్ జాక్‌మాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా.. షాన్ లెవీ దర్శకత్వం వహిస్తున్నాడు. మార్వెల్ స్టూడియోస్, 21 ల్యాప్స్ ఎంటర్‌టైనమెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మార్వెల్ %డ% డెడ్‌పూల్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ చిత్రం జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో ఫుల్ ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే మార్వెల్ సినిమాలకు ఇండియాలో కూడా ఫ్యాన్ బేస్ ఉన్న విషయం తెలిసిందే. మార్వెల్ నుంచి సినిమాలు వస్తున్నాయంటే చాలు ఎగబడిపోతారు. అయితే ఈ సినిమా విడుదల అవుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఒక థియేటర్‌లో ర్యాన్ రేనాల్డ్స్, హ్యూగ్ జాక్‌మాన్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు అభిమానులు.



ప్రస్తుతం ఇందుకు సంబంధించిన సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ విషయాన్ని ఎక్స్ మార్వెల్ ఇండియా ఖాతా పోస్ట్ చేస్తూ.. హైదరాబాద్ అభిమానులు తమ అభిమాన సూపర్ హీరోలకు భారీ కటౌట్‌లతో గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. ఇది ఎంత అద్భుతంగా కనిపిస్తుంది! అంటూ రాసుకోచ్చింది.

# ఉత్తమ నటుడిగా రానా దగ్గుబాటి..

## రానా నాయుడు వెబ్ సిరీస్‌కు స్పెషల్ అవార్డు



టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి బెస్ట్ యాక్టర్ అవార్డును అందుకున్నాడు. ఆయన నటించిన బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ రానా నాయుడు గాను ఈ అవార్డును అందుకున్నాడు. ఇండియన్ బుల్లితెర నటులు ప్రతిష్టాత్మకమైనదిగా భావించే ఇండియన్ టెలీ అవార్డ్స్ 2024 అవార్డ్స్ వేడుక శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలో ఉత్తమ నటుడి విభాగంలో రానా అవార్డును గెలుచుకున్నారు. అయితే ఈ వేడుకకు రానా అటెండ్ కాకపోవడంతో ఆయన తరపున ఈ అవార్డును సిరీస్ దర్శకుడు కరన్ హన్షుమాన్ అందుకున్నాడు. టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్, రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రానా నాయుడు. అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించింది. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేష్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. సుపర్న్ వర్మ, కరణ్ అన్షుమన్ డైరెక్ట్ చేసిన రానా నాయుడులో సుచిత్ర పిళ్లై, గౌరవ్ చోప్రా, సుర్వీన్ చావ్లా, ప్రియా బెనర్జీ, ఆదిత్యా మీనన్, అభిషేక్ బెనర్జీ, సుశాంత్ సింగ్, మిలింద్ పాఠక్, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఇక ఈ సిరీస్‌కు సీజన్ 2 కూడా రాబోతుంది. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. బాధపడకండి, మీ సమస్యలన్నీ సరిచేసేందుకు నాయుడులు తిరిగొస్తున్నారు. రానా నాయుడు సీజన్ 2 త్వరలో రాబోతోంది.. అంటూ రిలీజ్ చేసిన సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. తాజాగా సీజన్ 2 ఎప్పుడు మొదలవుతుందో తెలియజేసే అప్‌డేట్ తెరపైకి వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మార్చి 25న షూటింగ్ షురూ కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే ఉండబోతుందట.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి



రామన్నపేట అగ్రనేత : రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందని తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రంగల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని ఆమె అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా అన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్ష రూపాయల్లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ అవుతుందని ఆమె చెప్పారు.

# సాంకేతిక విద్యతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు



**ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ మహిళా కళాశాల**

**కిడ్స్ విద్యా సంస్థ చైర్మన్ నీల సత్యనారాయణ**

సూర్యవంశం కోదాడ : కిడ్స్ విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి. ఘనంగా డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడుకున్న సాంకేతికను విద్యను అందించే ఉమ్మడి జిల్లాలోని ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డిప్లమా కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు కళాశాల నుండి డిప్లమా పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ మహిళా సాధికారత కు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఇష్ట పడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణా రావు, హెచ్ ఓడీ లు రమేష్ నరేశ్ రెడ్డి స్రవంతి, జనార్దన్, అధ్యాపకులు పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరు చెట్లు నాటాలి

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి యేసయ్య

అగ్రనేత కోదాడ : బాప్టిస్ట్ చర్చి ఆవరణములో మొక్కలు నాటిన యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కోదాడ పాస్టర్స్ నాయకుల సమావేశములో జరిగిన ఈ వర్షాకాలములో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. నేడు నాటిన మొక్కలే మన భవిష్యత్తు తరానికి ప్రాణ వా యువు అని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా కోదాడ మున్సిపల్ క్రిస్టియన్ కో - అప్షన్ వంటెపాక జానకి యేసయ్య, కోర్ కమిటీ చైర్మన్ %ఎప్ట్ర% లూకా కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య కోర్ కమిటీ సభ్యులు జి ఆర్ అబ్రహం శ్రీనివాస గౌడ్ సుందర్ రావు నియోజకవర్గం సెక్రెటరీ రాజేష్, రూబెన్, కోదాడ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్, కోదాడ మండల అధ్యక్షులు శాంత వర్ధన్, అనంతగిరి మండల అధ్యక్షులు దానియేలు, నడిగూడెం మండలం అధ్యక్షులు ఏసురత్నం, చిలకూరు మండలం అధ్యక్షులు రాహుల్ మరియు క్రిస్టియన్ నాయకులు గుండెపంగు రమేష్, పంది తిరపయ్య గుడిబండ ఐసయ్య. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ముత్తూట్ మనీ బ్యాంకు ప్రారంభం



మర్రిగూడ, అగ్రనేత :ముత్తుట్ మని లిమిటెడ్ బ్రాంచ్ ను ప్రారంభించిన మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబెర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి మర్రిగూడ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభం అయిన ముత్తుట్ మని లిమిటెడ్ బ్రాంచ్ గోల్డ్ లోన్ సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబెర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముత్తుట్ మని లిమిటెడ్ బ్రాంచ్ ను ఆయన ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో యువనాయకుడు దామెర భీమనపల్లి మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, రీజినల్ మెనేజర్ జీతేందర్ అగర్వాల్, బ్రాంచ్ మేనేజర్ మహ్మద్ ఇబ్రహీం, వినయ్ కుమార్, పందుల పాండు గౌడ్. గోపి నాయక్, లింగయ్య, నాగరాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ హాయంలో మహిళలకు రక్షణ కరువైంది.

జి. ఝాన్సీ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు

అగ్రనేత కోదాడ: కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక




మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అన్నారు. కోదాడలో ఈరోజు ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సూర్యాపేట జిల్లా 7 వ మహాసభలు స్థానిక లాల్ బంగ్లా లో కామ్రేడ్ రామలింగమ్మ పీ. లక్ష్మి, వాణిశ్రీల అధ్యక్షతన ఈరోజు జరిగాయి. ఈ మహాసభలలో మహిళ హక్కుల కోసం పోరాడి అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభకు ముందు పిఓడబ్ల్యు జెండాను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి. ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమభాగామ్యం కోసం గత అర్ధ శతాబ్దంలో పిఓడబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పి ఓ డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. పేరుకు మహిళలకు 33 శాతం పార్లమెంటులో చట్టం చేసిన అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక స్త్రీలపై హింస, మతోన్మాదం జరిగిందన్నారు. మహిళా మల్లాయోధుల పై బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ వేధింపులకు పాల్పడ్డారు. లైంగిక వేధింపుల చట్టం ఉన్నప్పటికీ అతనిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని ఆ చట్ట అమలు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బిల్కిస్ భానుపై సామూహిక హత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని విడుదల చేసి పరోక్షంగా బిజెపి పార్టీ సన్మానించిందని విమర్శించారు. దేశంలో ఈ ఘటనలతో బిజెపి ప్రభుత్వ వైఖరి మహిళల పట్ల



స్పష్టపరిచిందని ఆమె అన్నారు. మరొకవైపున భారత రాజ్యాంగ విరుద్ధంగా సి ఏ ఏ, ఎన్ ఆర్ సి, పౌర చట్టాలను తీసుకువచ్చి మత ఉన్మాదంతో వ్యవహరించిందని విమర్శించారు. ఒకే దేశం, ఒకే మతం, ఒకే జాతి పేరుతో భిన్నజాతుల, మతాల సమూహారమైన భారత జాతీయతకు స్ఫూర్తికి భిన్నంగా బిజెపి పార్టీ వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి మహిళలపై మనువాదన్ని ఒక్కొక్కటిగా వారి హక్కులను హరిస్తూ అణిచివేస్తుందని దుయ్యబట్టారు. పితృ స్వామిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూనే నేడు తమ హక్కుల కోసం, భూమి కోసం, ఈ దేశ విముక్తి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంబిఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ ముగింపు ఉపన్యాసం చేస్తూ మహిళలు ఐక్యంగా, సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాడాలని అన్నారు. నేడు అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధిలో ఉన్న, పని ప్రదేశాలలో అన్ని రకాల హింసలను, దాడులను ఎదుర్కొంటున్నారని అన్నారు. మహిళా పోరాటాలు బలంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్యు జయమ్మ, పోలే బోయిన ఐలమ్మ, పి .లక్ష్మి, శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ, ఖాత లింగమ్మ, సామ ఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ, వి సంతోష, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co